# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 10 ఏప్రిల్ 2023


## రాజంపేటలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం చిన్నచావిడివీధి, అమ్మవారిశాల సమీపంలో ఆదివారం రాత్రి సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు తుమ్మలపెంట ప్రకాష్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఈ యేడాది కూడా శ్రీరామనవమి వేడుకల్లో చివరిరోజు కావడంతో కళ్యాణోత్సవాన్ని రథంపై నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాలను, రథాన్ని పూలతో చూడముచ్చటగా అలంకరించారు. శాస్త్రోక్తంగా సీతారాముల కళ్యాణాన్ని అమ్మవారిశాల ప్రధాన పురోహితుడు సుబ్బుస్వామి ఆధ్వర్యంలో రఘు, దూలేపాటి క్రిష్ణస్వాములు వేదమంత్రాల సాక్షిగా కళ్యాణ కృతువును నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి మహిళా భక్తులు తరలివచ్చారు. అనంతరం తలంబ్రాల వేడుక ఘనంగా నిర్వహించారు. చివరగా కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## ఇరిగేషన్ అధికారులూ.. మీ జాడ ఎక్కడ..



**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరులోని కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు తదితర పంచాయతీల్లో, ఇతర మండలాల్లో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారుల బాధ్యత అంటూ రెవెన్యూ శాఖ అంటూ కాదు ఇరిగేషన్ శాఖదంటూ ఒకరిపై ఒకరు కాలయాపన చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువులు, కుంటల్లోని మట్టిని యథేచ్ఛగా కొందరు కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటుంటే మరికొందరు భూ కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నా పట్టించుకోకుండా ఉన్నారని తద్వారా ఇరిగేషన్ అధికారుల ఆచూకీ తెలపాలంటూ ప్రజలు ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు వార్తా పత్రికలో కథనాలు వెలువడినా ఏదో మొక్కుబడిగా తూతూ మంత్రంగా ఎపుడ్పుడో ఒక సారి పర్యవేక్షిస్తున్నట్లు కనిపిస్తున్నారే తప్ప ఆ తరువాత పోసుకున్న వవారికి పోసుకున్నంత అన్న చందంలా విలువైన మట్టిని, భూములను భూ కబ్జాదారులు వారి కబంధ హస్తాల్లో ఉంచుకొని యతేచ్ఛగా ఆక్రమించి అనుభవిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలకు గురవుతున్న భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

# నాగుల చెరువు సుందరీకరణ జరిగేనా?

### ఎమ్మెల్సీ డి.సి. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా? ఆక్రమణల తొలగింపు జరిగేనా?

### అమృత్ పథకం క్రింద సుందరీకరణకు శ్రీకారం జరిగేనా? రెవిన్యూ అధికారుల సహకారం ఉంటుందా?

### ఇప్పటికే మండి పడుతున్న ప్రజలు



నాగుల చెరువులో ఆక్రమణలు. చెత్తా చెదారంతో దయనీయంగా మారిన నాగుల చెరువు.

**బద్వేలు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :**

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగులచెరువు సుందరీకరణ జరుగుతుందని గత 15 సంవత్సరాలుగా ప్రజలకు ప్రజా ప్రతినిధులు మాట ఇస్తూనే ఉన్నారు. ముఖ్యంగా నాగుల చెరువు చుట్టూ విలువైన భూములు ఉండడంతో రోజు రోజుకూ ఆక్రమణలు పెరిగిపోవడమేగాక వాటిని పూర్తిస్థాయిలో కబ్జాదారులు స్వాధీనం చేసుకొని కబంధ హస్తాలలో ఉంచుకున్నారు. నాగుల చెరువుకు ఉన్న హద్దులు ఏర్పాటు చేసి సుందరీకరణగా మారుస్తామని గతంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట ఇచ్చి సంవత్సరాలు గడిచినా నేటి వరకూ పట్టించుకోకపోవడం, ఈ మధ్య కాలంలో నాగుల చెరువు ఆక్రమణలపై కలెక్టర్‌ను కలుస్తామని చెప్పడంతో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి నాగుల చెరువు సుందరీకరణకు శ్రీకారం చుడితే అటు రెవిన్యూ, ఇటు ఇరిగేషన్ అధికారులు సహకరించరా? కేవలం మాటల కోసమే ఇలా చేస్తున్నారా? నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనపడుతుందా? అనేది తెర మీదికి వస్తుంది. ఈ మధ్య జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి రెవిన్యూ అధికారులకు విన్నవించారా? అని నీటి సంఘం నాయకులను అడగడం కూడా ఆశ్చర్యంగా ఉంటుంది. అంటే ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డికి, అధికారులకు సత్సంబంధాలు లేవా? నియోజకవర్గాన్ని శాషించే గోవిందరెడ్డి అనుకుంటే వారం లోపలే నాగుల చెరువు రూపురేఖలే మారే పరిస్థితి ఉన్న తరుణంలో మాటలు దేనికి సంకేతం అంటున్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడకుండానే కింది స్థాయి నాయకులతో మాట్లాడిచ్చినంత మాత్రాన పని జరుగుతుందా? గోవిందరెడ్డి ఎందుకు చొరవచూపం లేదు. పట్టణ ప్రజలపై, నాగుల చెరువు అభివృద్ధిపై వారికి బాధ్యత లేదా? అన్నట్లుగా కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది ఇప్పటి సమస్య కాదు, ఏండ్ల నాటి సమస్య. పూర్తిగా నాగులచెరువును వదిలేయడం వల్ల రోజు రోజుకూ కబ్జాలు పెరిగిపోవడమేగాక కొంత మంది రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది కబ్జాదారులకు సహకరించడం వల్లే నాగుల చెరువు ఆక్రమణలు పెరిగి పోతున్నాయని సమాచారం. కేవలం ఒక సెంటు స్థలం ఆక్రమిస్తేనే పేదవాడిపై అన్ని ఆంక్షలు పెట్టే అధికారులు విలువైన నాగుల చెరువు భూమి ఆక్రమణలు జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారో అంతు పట్టని విషయం. రెవిన్యూ అధికారులు మాత్రం మేము చర్యలు తీసుకుంటున్నామని కేవలం మాటలు చెబుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో చర్యలు తీసుకో లేదని స్పష్టంగా కనపడుతుంది. ఇరిగేషన్ అధికారుల బాధ్యత పూర్తిగా ఉన్నప్పటికి కూడా అటువైపు తొంగి చూసిన పాపాన పోలేదు. నాగుల చెరువు సుంద రీకరణ జరిగితే మాత్రం పట్టణ రూపురేఖలే మారుతాయని నాయకులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో అమృత్ పథకం క్రింద నాగుల చెరువు సుందరీకరణకు నిధులు కూడా విడుదలవుతున్నాయని, డిపిఆర్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇటువంటి సమయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషిచేస్తే సుందరీకరణ జరగడం సులభతరమే అవుతుంది. కానీ సమన్వయలోపం ప్రధానంగా కనపడుతుంది. ప్రజా ప్రతినిధులు నాగుల చెరువును చూసి ఏం చేస్తాములే అని ధోరణిలో ఉండడం వల్లే ఇన్ని రోజులు ఇలా సాగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా నాగుల చెరువుపై ప్రత్యేక దృష్టిపెట్టి నాగుల చెరువులో ఆక్రమణలు తొలగించి సుందరీకరణకు కృషి చేయాలని బద్వేలు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కానరాని సిబ్బంది

### - అవార్డులు సాధించిన ఆరోగ్య కేంద్రం నేడు నిర్మానుష్యంగా ఉంది

### - మధ్యాహ్నం 2 గంటలకే బోసిపోయిన ఆరోగ్య కేంద్రం

### - అత్యవసర పరిస్థితుల్లో రోగాలు వస్తే అంతే సంగతులు - ప్రైవేటు వైద్యశాల వైపు ప్రజల చూపు

### రాజంపేట శాసనసభ్యులు సొంత మండలంలోనే ఈ దుస్థితి

**నందలూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని ఆరోగ్య ప్రాథమిక కేంద్రం లో గత 2, 3 సంవత్సరాల నుండి ఎన్నో అవార్డులు సాధిం చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేడు సిబ్బంది కొరతతో బోసి పోయి కనిపిస్తూ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ఇద్దరు వైద్యాధికారులు ఉన్నప్పటికి వారికి సంబంధించిన వైద్యసిబ్బంది లేకపోవడంతో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఒక్కపూట మాత్రమే వైద్యసేవలు అంది స్తుంది. రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి సొంత మండలంలోనే ప్రజల ఆరోగ్యపరిస్థితి ఇలా ఉంటే మిగిలిన మండలాల పరిస్థితి చెప్పనక్కర్లేదు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా అవార్డులను పొందిన ఈ ప్రాథమిక కేంద్రం నేడు సిబ్బంది కొరతతో ఉంటే దీన్ని గురించి పట్టించుకొనేవారే





బోసిపోయి కనిపిస్తున్న ప్రభుత్వ వైద్యశాల

లేకపోవడం ఎంతో దారుణం. ఏదైన అత్యవసర కేసులు వస్తే ప్రజలు ప్రైవేటు వైద్యశాల వైపు పరుగులు తీసుకున్న వైనం మండలంలో కనపడుతుంది. దీనిపై ఇప్పటికే జిల్లా వైదా ్యధికారులకు మండల వైద్యులు సమాచారం ఇచ్చామని అయినప్పటికి ఉద్యోగాల నియామకానికి ఎటువంటి అవకాశం రాలేదని అంటున్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ఉద్యోగాల నియామకానికి ఇంత జాప్యం కనపడుతుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితి, వారి ఆరోగ్య భద్రతపై సవాల్‌గా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతలపై వారికి అందించే వైద్యసేవలు విషయమై ఎన్నో పథకాలను రూపొందించి తీసుకున్నప్పటికి ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత వల్ల అవి చేరకపోవడం జరుగుతుందని స్థానికులు అంటున్నారు. మండలంలోని పేద ప్రజలు ప్రభుత్వ ఆరోగ ్య కేంద్రంలో ఉన్న సిబ్బంది కొరత వల్ల వైద్యం చేయించుకొనేందుకు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లలేక పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎటువంటి ఫలితం లేకుండా పోవడం జరుగుతుందన్నారు.

## వైసిపి ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

**గాలివీడు, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది శూన్యమని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండలంలోని పేరంపల్లి పంచాయతీ పెడకంటి కొత్తపల్లి రెడ్డివారిపల్లెలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన డ్రిప్పుల, స్పింకలర్లు, మోటార్లు, పైపులు, ఎరువులు వంటివి 90 వాతం రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. ఇన్పుట్ సబ్సిడీ ఒటల బీమా వంటి వాటిని అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రైతుకు కూడా ఎలాంటి ప్రోత్సాహకాలను అందివ్వలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల వారికి కూడా తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటరమణారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యరెడ్డి, వెంకట శివారెడ్డి, టిడిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెడకంటి కొత్తపల్లిలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్‌రెడ్డి

## ఈతకు వెళ్లి ముగ్గురు మృతి



సాయిసుశాంత్, సాయితేజశ్రీల మృతదేహాలు, జానయ్య మృతదేహం

**వేంపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

వేంపల్లె మండలంలోని అలవలపాడు గ్రామ సమీపంలో ఉన్న జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకు వెళ్లిన ముగ్గురు ప్రమాదవశాత్తు మృతిచెందారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. అలవలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తుమ్మలూరు సాయి సుశాంత్(11), తుమ్మలూరు సాయితేశ్రీ(12), వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన జానయ్య(23), శశికుమార్‌లు ఆదివారం మధ్యాహ్నం సరదాగా జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లారు. అయితే ఈతలాడే క్రమంలో చిన్నపిల్లలు ఇద్దరూ లోతుగా ఉన్న కాలువలో మునిగిపోయారు. వీరిద్దరినీ కాపాడేందుకు జానయ్య, శశికుమార్‌లు ఇద్దరూ కాలువలో వెతకసాగారు. ఈ నేపథ్యంలో జానయ్య కూడా లోతులో ఉన్న నీళ్లలోకి వెళ్లాడు. శశికుమార్ మాత్రం కొద్దిసేపు వెతికి భయపడి కాలువపైకి వచ్చి కేకలు వేశాడు. చుట్టుపక్కల స్థానికులు గమనించి ఇక్కడికి ఏరుకుని ముగ్గురినీ కాలువ నుండి బయటకు తీశారు. అప్పటికే సాయిసుశాంత్, సాయితేజశ్రీ, జానయ్య ముగ్గురూ ఊపిరాడక మృతిచెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సాయి సుశాంత్, సాయితేజశ్రీల తల్లిదండ్రులు రూతు, సురేష్‌లు చక్రాయపేట మండలం చిలేకాంపల్లెలో నివాసం ఉండేవారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తల్లి రూతు మృతిచెందింది. తండ్రి సురేష్ బ్రతుకుదెరువు కోసం యర్రగుంట్లలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నపిల్లలిద్దరూ అలవలపాడు గ్రామంలో ఉన్న అమ్మమ్మ, శశికళ దగ్గర ఉన్నారు. అమ్మమ్మ చిన్నపిల్లలిద్దరినీ వేంపల్లెలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివిస్తోంది. అలాగే జానపయ్య పులివెందులలో బైకు మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరు నెలల క్రితం వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామానికి చెందిన శృతితో వివాహమైంది. ఈస్టర్ పండుగ సందర్భంగా అలవలపాడు గ్రామంలోని శశికళ ఇంటికి దంపతులిద్దరూ వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈతకోసమని జానయ్య, శశికుమార్‌లు పిల్లలను వెంటపెట్టుకుని జీఎన్ఎస్ఎస్ కాలువ వద్దకు వెళ్లారు. చిన్నపిల్లలిద్దరూ మృతిచెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది.

**మృతదేహాలను పరిశీలించిన తులసిరెడ్డి :**

జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లి మృతిచెందిన సాయితేజస్వి, సాయిసుశాంత్, జానయ్యల మృతదేహాలను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తులసిరెడ్డి వెంట అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా


వార్త IV వ పేజీలో


## ఐటీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నరసింహ ఆకస్మిక మృతి




వార్త IV వ పేజీలో


## క్రీడాకారులు ఉన్నత స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో రాణించాలి

### ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి





**కడప, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

క్రీడాకారులు క్రీడలలో మెలుకువలను చూసుకొని ఉన్నత స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డాక్టర్ వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ నందు కరీముల్లా మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ మరియు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కడప వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనపరిచిన వారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ చూపి మెలకువలను నేర్చుకొని ఉన్నతస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేసి ప్రాధాన్యతను కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతోందని క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను కల్పించడం జరిగిందని క్రీడాకారులు క్రీడారంగంలో ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. అనంతరం జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచిన వారికి దుశాల్వాతో సత్కరించి జ్ఞాపికలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ స్టేట్ డైరెక్టర్ ప్రదీప్, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, శాప్ డైరెక్టర్ రెసిడెన్షియల్ ప్రతాప్, సుభహాన్ భాష, స్పెషల్ ఆఫీసర్ భాష మొహిద్దిన్, వాలీబాల్ సెక్రటరీ ఖాదర్ వల్లి, సెక్రటరీ సేగు సూర్య ప్రకాష్, ఓ శివారెడ్డి, న్యాయవాది సుబ్బరామిరెడ్డి, కోలా కొండయ్య, ఫోర్ స్కూల్ అధికారులు, అనధికారులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోరిక మేరకే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటా

### అధిష్టానం ఆదేశిస్తే 2024లో టిడిపి అభ్యర్థిగా పోటీకిసై

### టిడిపి అభ్యర్థిగా ఎవరికి ఇచ్చినా గెలుపుకు కృషి చేస్తా

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వెల్లడి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గత నాలుగేళ్లుగా అక్రమాలు దౌర్జన్యాలు భూకబ్జాలు ఎక్కువయ్యాయని తక్షణమే రాజకీయాలలో చురుకుగా పాల్గొనాలన్న ప్రజల కోరిక మేరకు రాజకీయాలలో నేటి నుండి చురుకుగా పాల్గొంటానని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వెల్లడించారు ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలకు పైగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలు ప్రొద్దుటూరులో విపరీతమైన భూకబ్జాలు దౌర్జన్యం కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందని తన దృష్టికి తెచ్చారన్నారు. తనకు వ్యక్తిగతంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణంగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని పోటీలో నిలిచేందుకు ఆలోచనలో పడ్డమాట వాస్తవం అన్నారు. కానీ గత కొన్ని ఏళ్ళుగా శాంతియుతంగా ఉన్న ప్రొద్దుటూరులో జరుగుతున్న వాటన్నిటికీ అడ్డుకట్ట వేసి తిరిగి ప్రొద్దుటూరులో శాంతిని నెలకొల్పేందుకు నేటి నుండి రాజకీయాలలో చురుకుగా వ్యవహరిస్తూ పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు రెండు మూడు రోజులు అనంతరం టిడిపి అధినాయకుడు చంద్రబాబు నాయుడుని కలిసి ఈ విషయాన్ని తెలియజేస్తానన్నారు. అనంతరం అధినాయకుడు చంద్రబాబు నాయుడు అభిప్రాయం మేరకే ఎన్నికల్లో నిలబడతానని స్పష్టం చేశారు ప్రస్తుత టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం రేసులో ఉన్నారని పార్టీ అధిష్టానం టిడిపి అభ్యర్థిత్వాన్ని ఎవరికి కేటాయించిన ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానన్నారు. నేటి నుండి పార్టీ నాయకులు అందరితో కలిసి ప్రొద్దుటూరులో శాంతియుతమైన వాతావరణం నెలకొల్పేందుకు పోరాటం చేస్తామన్నారు. వేసవి కాలం అనంతరం ప్రతి గ్రామానికి ప్రతి వార్డును పర్యటించి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో టిడిపి టికెట్ ప్రవీణ్ కు ఇచ్చిన తాను సహకరిస్తానని తనకు టికెట్ ఇచ్చిన ప్రవీణ్ సహకరించాలని కోరతానని తెలిపారు. గత 25 ఏళ్లుగా తన వెంట నడిచిన నాయకులు కార్యకర్తలు తిరిగి తనకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు వద్ది బాలుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కోదండరాముని పుష్పయాగం ఘనంగా ఏకాంత సేవ

**ఒంటిమిట్ట, ఏప్రిల్9, ప్రబాతవార్త:**

కోదండరామస్వా మివారి ఆలయంలో ఆది వారం సాయంత్రం పుష్పయాగం ఆంగరంగ వైభ వంగా జరిగింది. పుష్పయాగం సందర్భంగా ఆల యంలో ఉదయం 4గంటలకు సుప్రబాతంతో స్వామివారిని మేల్పొలిపిఆలయ శుద్ది ఆరాధన చేశారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన పుష్పయాగం రాత్రి 9గంటలకు ముగిసింది. ఇందు లో తులసీదళాలు,మల్లెలు,రోజాలు, చామంతి, గన్నేరు,నూరువరహాలు, మొగలి తదితర 11 రకాల పుష్పాలు 6 రకాల పత్రాలతో స్వామి ఆమ్మ వారికి పుష్ప నీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకకు చెందిన దాతలు 2.5 టన్నుల పుష్పాలను విరాళంగా ఆందించారు. ప్రకృతి వైపరిత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రా ర్థిస్తూ భూమాతలను ప్రసన్నం చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహిస్తారు. ఆదేవిధంగా బ్రహ్మోత్సవాలు నిత్య కైంకరాయ్యల్లో ఆర్చక పరిచారకులు, ఆదికార ఆనదికారలు, భక్తుల వల్ల తెలియక ఎవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయ శ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహిణ వల్ల సమస్తదోషాలు తోలగిపోతాయని ఆర్చకులు తెలిపారు. తరువాత స్వామివారికి ఘనంగా ఎకాం త సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఈవో నటేష్‌బాబు, ఆదికారు లు శ్రీనివాసులు, వెంకటేశయ్య, దనుంజయులు, భక్తులు పాల్గోన్నారు.



## స్కౌట్ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

### స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతి పాఠశాలలో తప్పనిసరి

### స్కౌట్ రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపులో డిఈవో రాఘవరెడ్డి వెల్లడి



**కడప, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలని వైయస్సార్ జిల్లా విద్యా శాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి కోరారు. కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో జరుగుతున్న స్కౌట్ విద్యార్థుల రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపును ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులందరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. స్కౌటిజం నిజజీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణలో వీరికి ప్రథమచికిత్స, ముడులు, దిక్సూచి, ఆరోగ్యవిద్య, సాహస క్రీడలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల వల్ల విద్యార్థుల్లో మానవీయత, భావ వ్యక్తీకరణ, వ్యక్తిగత వికాసం, ఆత్మస్థైర్యం, ఆధ్యాత్మిక చింతన, దేశభక్తి, ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనే ధైర్యం వంటి లక్షణాలు అలవడుతాయన్నారు.

**స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు అన్ని విధాలా ప్రోత్సాహం :**

స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంపికైన ఎంవి రామచంద్రారెడ్డి తెలిపారు. రాజ్యపురస్కార్ టెస్టింగ్ క్యాంపుకు డీఈఓతో పాటు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కడప స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలలలో కూడా స్కౌట్ విస్తరణకు కృషి చేస్తానన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాలలో స్కౌట్ విద్యార్థులకు రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ సర్టిఫికెట్లను డీఈవో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కౌట్ అధికారులు డిఈఓ, ఎమ్మెల్సీలను పూల మాలలతో, దుశ్యాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఓసి (లీడర్ ఆఫ్ ది కోర్స్) బి.శివనాగిరెడ్డి, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమణయ్య, ఏఎల్టి శివప్రసాద్, నారాయణ, స్కౌట్ మాస్టర్లు బాలసుందరం, ఖాదర భాష తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ

### ఉత్సాహంగా వృషభ రాజములచే బండలాగుడు పోటీలు

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**



కడప నగరం ఆలంఖాన్‌పల్లెలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. ఆలయ 19వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని నిండుకుండ బోనాలను కడు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. గ్రామ ప్రజలు భక్తి పారవస్యంతో అమ్మవారి ఆలయం ఎదుట జంతు బలులను గావించారు. టీడీపీ యువ నాయకులు జి.మన్మోహన్‌రెడ్డి, జి.రఘునాథరెడ్డి, చర్ల జయరామిరెడ్డి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. చిన్న, పెద్దా అనే తారతమ్యం లేకుండా గ్రామ ప్రజల యావత్తు అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారి సేవలో తరించారు.

**ఉత్సాహంగా బండలాగుడు పోటీలు**

జాతరను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వృషభ రాజముల న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 13 జతల వృషభ రాజములు హాజరయ్యాయి. పోటీలను మన్మోహన్ రెడ్డితో పాటు గ్రామ యువ నాయకులు లేవాకు మునికుమార్‌రెడ్డి, బ్రహ్మయ్య, మధువర్దన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఆలయ వద్ద సాయంత్రం 6 గంటలకు ఆలంఖాన్‌పల్లెకు చెందిన ప్రముఖ చెక్కభజన కళాకారుడు బత్తల శివ సారథ్యంలో ఆయన శిష్య బృందం చేసిన చెక్కభజన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో పలువురు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పట్టిన శని జగన్ : బత్యాల

**వీరబల్లి, ఏప్రిల్ 09ప్రభాతవార్త:**



ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన శనే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాజంపేట నియోజక వర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులు ఆరోపించారు. ఆదివారం రాష్ట్ర పిలుపుమేరకు మట్లి ఎల్లంపల్లిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్ పాలనలో దాచుకో దోచుకో అనే సామెతలాగా ఉంది. కానీ ఏమాత్రం అభివృద్ధి చేసిన సంఘటన ఎక్కడ కనిపించలేదన్నారు. ఏ రంగంలో ముందుకు వెళ్లారో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో చాలా మంది నిధులు లేక ఖాళీగా ఉన్నారన్నారు. కేవలం బటన్ నొక్కుడు తప్ప ఏ గ్రామంలో కూడా కనుచూపు మేరకు అభివృద్ధి చేసిన దాఖలాలే లేవన్నారు. గతంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా నాయకులు డబ్బులు ఇచ్చినా తెలుగుదేశం పార్టీ ఇవ్వకున్నా ఓటు వేసి మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలిపించారన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపొందడం ఈ పాలనకు అడ్డం పడుతుందన్నారు. అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే గెలిపించకూడదు అనే నమ్మకంతో ఉన్నారన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని వైకాపా పాలనకు చరమగీతం పాడే సమయం అసన్నమైందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కొల్లి వెంకటరమణనాయుడు, మాజీ సర్పంచ్ రవినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, అసెంబ్లీ వాణిజ్య విభాగ కార్యదర్శి పవన్, గుదే నాగార్జున నాయుడు, సురేష్‌కుమార్, నాగార్జున నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులు జాగ్రత్త

### భూ ఆక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం: డిఎస్‌పి కేశప్ప

**మదనపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు సంబంధిత పేదల ఆస్తులపై భూ కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించిన వారిపై క్రిమినల్ లాండ్‌గ్రాబింగ్‌యాక్ట్ పీడి యాక్ట్ కేసులు, రౌడీషీట్స్‌లను ఓపెన్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప హెచ్చరించారు. ఆదివారం మదనపల్లె రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో బి.కొత్తకోట మండలం కాండ్లమడుగు సమీపంలో కొంతమంది ప్రజలకు సంబంధించిన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేశారు. బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోని కాండ్లమడుగు క్రాస్ వద్ద 2023లో ఫిబ్రవరి నెలలో బీసీ కులానికి చెందిన పేదవారి స్థలం ఒక ఏకరా 25సెంట్లు భూమి, దాని విలువ సుమారు రూ.2.50కోట్లు చేస్తుంది. ఈ భూమి కొందరి భూ కబ్జాదారులు కంటపబడింది. కాండ్లమడుగు నారాయణ, క్రిష్ణమూర్తి, నాగరాజు, రమణ నలుగురు అన్నదమ్ములు వీరి దాయాదులు చెన్నకేశవ అతని కుటుంబ సభ్యులు వీరి ఇరువురికి 62 1/2సెట్లు బాగాపరిస్కారం అయినాయి. వీరి మద్య వాటాలు కుదరక తరచూ గొడవలు జరిగేవి. పీలేరుకు చెందిన భానుప్రకాష్‌రెడ్డి, పిబ్రవరిలో నారాయణ అతని భార్య అమరావతి మరదలు శ్యామల, వారి తమ్ముడు నాగరాజు అతని కుమారుడు వెంకటేష్ వీరి పొలంలో పని చేసుకుంటూ ఉండగా, చెన్నకేశవ, అతని కుటుంబసభ్యులు పీలేరుకు చెందిన భానుప్రకాష్‌రెడ్డి అతని కుటుంబసభ్యులు పీలేరుకు చెందిన భానుప్రకాష్‌రెడ్డి, అతని అనుచరులు సూరి, అమర, ప్రవీన్‌రెడ్డి, కోసువారిపల్లెకు చెందిన కిషోర్ రెడ్డి, కొంతమంది అతని అనుచరులు నారాయణ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి రాతి కుషాలు నాటుకుండగా నారాయణ కుటుంసభ్యులు అడ్డుకొని చెన్నకేశవ, భానుప్రకాస్‌రెడ్డి అతని అనుచరులు మారణాయుదాలతో వీరి కుటుంబ సభ్యులను అందరినీ చంపేవేసి భూమిని ఆక్రమించుకొందామని బెదిరిస్తూ వారి మీద హత్యాప్రయత్నంకు ప్రయతించారు. అదేరోజు నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ముద్దాయిలైన భానుప్రకాష్‌రెడ్డి, అతని అనుచరులు, చెన్నకేశవ, ప్రసాద్, రెడ్డెప్ప, నలుగురు వ్యక్తులను కాండ్లమడుగు క్రాస్ వద్ద అరెస్టు చేసి వారిని జ్యుడిషియల్ కస్టడి కోసం రిమాండ్‌కు పంపామని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. భూకబ్జాదారులు నికిలీ డాకుమెంట్స్‌ను తయారు చేసి దౌర్జన్యంగా స్థలాలు ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. భూ కబ్జాదారులు పట్ల ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకొంటుందని డిఎస్‌పి తెలిపారు.

## ఆస్తులపై స్టిక్కర్ల పెత్తనం ఏంటి?

### జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



**మదనపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

జనంతో మమేకమై ప్రజాసమస్యలు గుర్తించడం కోసమే జనంతో టి జనసేన అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని చిత్తూరు బస్టాండులో జనంతో టీ జనసేన కార్యక్రమం నిర్వహించారు. టీ దుకాణాల వద్ద ప్రజలతో కలసి టీ తాగుతూ ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొన్నారు. జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసు ప్రజలలోకి తీసుకువెళ్ళడానికి జనంతో టీ జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా రాందాస్‌చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజాసమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారమే లక్ష్యంగా పోరాటం చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం అసమర్థ పాలనను ప్రజలు గ్రహించాలన్నారు. తాతల కాలం నాటి ఆస్థులకు జగన్ బొమ్మలు వేయడం దిష్టి తీయడం వలే ఉంటుదన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి శివరామ్, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి సురేంద్ర, నాయ కులు గ్రానైట్ బాబు, నగేష్, ఐటి విభాగం జగదీష్, శంకర్, జనార్ధన్ పాల్గొన్నారు.

## వైసిపి ఇంటింటికి స్టిక్కర్లు ఓ డ్రామా

### టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్

**మదనపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో కాకుండా అందకారంలోకి వైసిపి ప్రభుత్వం నెట్టిందని రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్‌ఆర్ సిపి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం అనే కార్యక్రమం పేరుతో ఏ మొఖం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటికి స్టిక్కర్లు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ స్టిక్కర్ల ఇంటింటికి అంటించడంలో ఓ డ్రామా అని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు జగన్ దారుణంగా మోసం చేశారని భవిష్యత్తు అనేది లేకుండా చేశారని విమర్శించారు. బిసిలకు 34శాతం ఉన్న రిజర్వేషన్ 27శాతంకు తగ్గించి బిసిలను మోసం చేసినట్లు తెలిపారు. ఎస్‌సిలకు ఇచ్చే సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి సొంత పథకాలకు వినియోగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఉచిత విద్యుత్‌కు తూట్లుపొడుస్తూ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. అమరావతి లోనే ఇళ్లు కట్టుకొంటానని రాజధాని ఉంటుందని అసెంబ్లీసాక్షిగా చెప్పి 33వేల ఎకరాల ల్యాండ్ పోలింగ్లో ఇచ్చిన రైతులను మోసగించారని తెలిపారు. వాలం టీర్ల వ్యవస్థకు టిడిపి ఎప్పుడు వ్యతిరేకం కాదని వారు చేసే ప్రజాసేవకు తమ మద్దతు ఉంటుందని, టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్లను సమర్థవంతంగా పటిష్టంగా ఉపయోగించుకుంటుందని సచివాలయ ఉద్యోగులు గమనించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మధుబాబు, మాజీ మండలాధ్యక్షులు జీకే వెంకటరమణ, గంగారపు నవీన్ చౌదరి, ఉప్పుతోళ్ళ వెంకటరమణ, బద్దెల రాజన్న, లక్ష్మీపతి, దొరవారు పాల్గొన్నారు

## తాండాల అభివృద్ధితోనే గిరిజన ప్రగతి

### గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో కేరళ ఐజీ లక్ష్మానాయక్

**మదనపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



గిరిజన గ్రామాలు కనీస మౌలిక వసతులు లేని దుర్భర పరిస్తితుల్లో కొట్టు మిట్టాడుతున్నాయని, తాండాల అభివృద్ధితోనే గిరిజన ప్రగతి సాధ్యపడు తుందని కేరళ ఐజీ గుగులోత్ లక్ష్మానాయక్ అన్నారు. గిరిజన సంక్షేమ సేవాసమితి ఆధ్వర్యంలో వ్యవస్తాపక అధ్యక్షులు హరినాయక్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాలులో గిరిజన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి గిరిజన మహిళా నాయకురాలు కోమలిబాయి,సుమంత్, అన్న మయ్య, అనంతపురం ఎస్‌టిసెల్ అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, చరణ్, ఏఐబీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూనాయక్, గోల్డన్‌వ్యాలీ రమణారెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐజీ లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో తాండాలను గ్రామా పంచాయితీలుగా ఏర్పాటు చేయడం అభినంద నీయమని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. గిరిజనులు ముందస్తు ప్రణాళిక లతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో పార్టీలతో ప్రమేయం లేకుండా తాండాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ప్రతి తండాల్లోనూ రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, శాశ్వత భవనాలు, మౌళిక వసతులు ఉండాలా చూడాలన్నారు. తాండాల్లోని యువకులు వాట్సప్, పేష్‌బుక్‌లో గిరిజనుల సమస్యలను ప్రస్తావించి జిల్లా రాష్ట్ర కమిటీలకు చేరవేసి పరిష్కారం దిశగా చొరవ చూపాలన్నారు. గిరిజనులు ఓటువిలువ తెలుసుకొని మంచి వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలన్నారు. ఏపిలో ఎస్‌టి బాబితాల్లో 33 ఉపకులాలు ఉంటే వాటిలో కేవలం 3నుంచి 4తెగల వ్యక్తులే రాజకీయ పదువులు అనుభవిస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించకుండా తాండాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు తీసుకు వచ్చిన జీఓనెంబర్ 52ను రద్దు దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల చరిత్రకు సజీవ సాక్ష్యాలైన సేవాలాల్ మహారాజ్, హాథీరాం బావాజీ మందిరాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తూ తాండాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళి ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు. సమావేశానికి ముందు గిరిజనులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు గోరేనాయక్, శీనానాయక్, సాకేపురుషోత్తం, క్రిష్ణానాయక్, హీరానాయక్, రెడ్డెప్ప, శంకర్‌నాయక్, రెడ్డి నాయక్, అప్పానాయక్, ఎంపిటిసి రవినాయక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసులు

**కలికిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



కలికిరి మండల కేంద్రంలోని బీడికాలనీ సమీపాన ఉన్న వీరాంజనేయస్వామి ఆలయం ఆవరణంలో ఆదివారం మదనపల్లె డివిజన్ దళిత నాయకులు ఎంసివి రమణ అధ్యక్షతన కలికిరి మండలం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమి టీ కార్యవర్గం ఎంపిక జరిగింది. మండల అధ్యక్షులుగా జి.శ్రీనివాసులు, ఉపాధ్య క్షులుగా శ్రీనివాసవర్మ, డి.శ్రీనివాసులు, పి.మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ.రమేష్, ఉపకార్యదర్శిగా సి.మోహన్ కుమార్, కార్యదర్శిగా ఎం.రాజ, కోవాధి కారులుగా రామక్రిష్ణ, జి.వెంకటరమణ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కలికిరి మండలం ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు జయరామ్, మండల ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షలు రవీంద్ర, ప్రధాన కార్యదర్శి సి.జయరామ్‌లు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శి అయూబ్‌కు పరామర్శ

**కురబలకోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



గతనెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తెలుగుయువత రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అయూబ్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏవి.లక్ష్మిదేవమ్మ పరామర్శించారు. ఈ ప్రమాదం జరిగినపుడు హైదరాబాద్‌లో ఉండదం వల్ల రాలేకపోయానని ఇప్పుడు ఇంటికి వచ్చి యోగక్షేమాలు తెలుసుకొన్నారు. లక్ష్మిదేవమ్మతోపాటు దాదంవారిపల్లె సర్పంచ్ డాక్టర్ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరమణారెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎన్.బాలక్రిష్ణారెడ్డి, రఘురాంరెడ్డి, షకీర్, దాసు, హబీబ్, అబ్దుల్ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ డిమాండ్

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



సిపిఎస్ రద్దు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని యూటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి డిమాండ్ చేశారు. మదనపల్లెలో జరిగిన డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో బాబురెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కూడా ఉద్యోగులకు ఉపాధ్యాయ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని, తక్షణం అన్ని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను ప్రకటిం చాలని, గతంలో ప్రభుత్వం స్కూల్స్ వేలాది పోస్టుల ప్రమోషన్‌లు వస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను తక్షణం తీర్చాలని ఈహెచ్ సదుపాయాన్ని ఇంకా విస్తరించాలని బాబురెడ్డి డిమాండ్ చేవారు. కార్యక్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు దానిపై ఎటువంటి పురోగతి సాధించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరుజిల్లా, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు రమణ, జాబీర్, జిల్లా నాయకులు హేమలత, సుధాకర్ నాయుడు, పురం వెంకటరమణ, ఉత్తన్న, గొట్రేనాయక్ పాల్గొన్నారు.

## జనంలోకి జగనన్నసైన్యం

**రామసముద్రం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

మంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం జగన్ అన్న కార్యక్రమానికి మండల వైసిపి నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నవరత్నాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నా సచివాలయ వాలంటీర్‌చే సచివాలయ కన్వీనర్‌కు తెలపాలని తెలిపారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే దరఖాస్తులు చేసుకుంటే వెంటనే అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, వైస్‌ఎంపిపి రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ భాస్కర్, కొమ్ము నారాయణస్వామి, చెంబకూరు సర్పంచ్ జీకే చంద్ర, షాంషీర్, చంద్రశేఖర్, ఆజాద్, రెడ్డప్ప, ఆంజి, వరాలు, శ్రీనివాసులు, చంద్ర క్రిష్ణప్ప, శివ, మెకానిక్ వెంకటేష్, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండెక్టర్ మధుసూదన్ నిజాయితీకి అభినందనలు

**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**



బద్వేల్ ఆర్టీసి డిపోకి చెందిన కండెక్టర్ బొజ్జా మధుసూదన్ విధులు నిర్వహిస్తున్న సందర్భంగా బస్సులో రూ.80 వేలు దొరకడంతో బద్వేల్ సిఐకి, ఆర్టీసి డిపో మేనేజర్‌కు డబ్బులు అందించడం జరిగిందని కండెక్టర్ మధు నిజాయితీ పట్ల అభినందనలు తెలిపారు. విషయం తెలియడంతో పోరుమామిళ్ళ గిరినగర్‌కు చెందిన యువకులు ఆధ్వర్యంలో కండెక్టర్ మధుసూదన్‌ని శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పొట్టిపోగు జాన్సన్, మనోజ్‌సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బొజ్జా ప్రతిప్, పొట్టిపోగు విజయ్, సగిలి వినీత్, పి. రాజేష్, పి.వినయ్, బి.బన్నీ, గిరినగర్ యువత అభినందలు తెలుపుతూ సత్కరించారు.

## కరాటే కళ్యాణిని సత్కారం

**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ పట్టణానికి విచ్చేసిన కరాటే కళ్యాణిని ఆదివారం మానవ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు, చీఫ్ అడ్వైజర్ పి. పనిరావు, జ్ఞాన సరస్వతి, చీఫ్ అడ్వైజర్ పణిరావు, యనమల శ్రీనివాస్ యాదవ్, కళ్యాణి టీమ్ పాల్గొన్నారు.

## శ్రీమంతం వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

**రామాపురం, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**



మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ సరస్వతిపల్లె సింగిల్ విండో అధ్యక్షుడు, రైతు సలహా మండలి అధ్యక్షులు అయోధ్యపురం పెద్దిరెడ్డి కోడలు శ్రీమంతం వేడుకలలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆశీస్సులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, వైఎస్సార్ సిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, గడికోట యోగాంజనేయరెడ్డి, రామాసుబ్బారెడ్డి, నాగేంద్రరెడ్డి, కిషోర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## హార్సిలీహిల్స్‌లో సందడే సందడి



**బి.కొత్తకోట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సాధారనంగా వారంతపు రోజులలో పర్యాటకుల సందడి అధికంగానే ఉంటుంది. అయితే శుక్రవారం గుడ్‌ఫ్రైడే, సెకెండ్ శనివారం, ఆదివారం మూడు రోజులు సెలవులు రావడంతో మరింత అధిక సంఖ్యలో పర్యాటకులు రావడంతో కొండ కిటకిటలాడింది. కొండపై అటవీశాఖ పరిధిలోని పిల్లల పార్కు, ముసల్ల పార్కులలో పర్యాటకులు కలియదిరుగుతూ వీక్షించారు. టూరిజం సముదాయంలోని అడ్వెంచర్ ఎపార్కు స్విమ్మింగ్ ఫూల్, గవర్నర్ బంగ్లా ప్రాంతాలను సందర్శించారు. గాలిబండపై నుంచి కనిపించే ప్రకృతి అందాలు కొండలు, లోయలు పర్యాటకులకు కనువిందు చేశాయి. ఘాట్ ఇరువైపులా అడవి పూలు అందాలు, పక్షుల కిలకిల రావాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి.

## శిల్పారామంలో అలరించిన నృత్యాలు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

శిల్పారామంలో చిన్నారుల నృత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్పా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో పులివెందులకు చెందిన ఎస్కే డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదిక పైన పల్లె, జానపద నృత్యాలు, సినీ డ్యాన్స్‌లు వీక్షక ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## రంజాన్ మాసం సందర్భంగా దుస్తులు పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆంధ్రప్రదేశ్ మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో దాదాపు 50 మంది దివ్యాంగులకు హైటెక్ ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైటెక్ ఫయాజ్ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు, మైనారిటీలు డబ్బు లేని కారణంగా ఈ వేడుకలకు దూరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి దివ్యంగుల కుటుంబాలకు చేయూత 50 మందికి దుస్తులు వారికి ఎంతో ఉపయోగపడతాయని, ఇటువంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ భాషా, బదిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి కిశోర్, వెంకటసుబ్బయ్య, హనుమంతు, అల్తాఫ్, భద్రుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## గుప్తా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### సేవా కార్యక్రమాలకు నిదర్శనం గుప్తా ఫౌండేషన్

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :**



గత 5 సంవత్సరాల నుండి గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేద ప్రజలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చేయూతనివ్వడంలో వారి సేవలు ఎనలేనివని ఆర్యవైశ్య ప్రముఖులు దేవతి వెంకట సుబ్బారావు, గుప్తా ఫౌండేషన్ డైరెక్టర్ ముంతల సురేష్, కొలపర్తి శివరామ కృష్ణతో పాటు పలువురు అన్నారు. గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొలపర్తి హేమంత్ గుప్తా జన్మదిన సందర్భంగా ఆదివారం వారి అభిమానులు, కుటుంబ సభ్యులతో పాటు పలు వురు ఆర్యవైశ్యులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రాత్రి నాలుగు రోడ్ల కూడలిలో భారీ స్థాయిలో అభిమానులతో కలిసి భారీ బాణసంచా కాల్చి పలువురు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి కొలపర్తి హేమంత్ గుప్తా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుప్తా ఫౌండేషన్ డైరెక్టర్ ముంతల సురేష్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం కలిగి నిరాడంబరంగా, నిష్పక్షపాతిగా ఉంటూ పేదలకు చేయూత నివ్వడంలో కొలపర్తి హేమంత్ గుప్తా సేవలకు అంతు లేదన్నారు. కరోనా సమయంలో అనేక కుటుం బాలకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికంగా కూడా వారి వంతు సహాయం చేయడమే కాకుండా అనాధ వృద్ధులకు, అనాధ పిల్లలకు చేయూతనిస్తూ పలువురు ప్రజల ఆదరాభిమానాలు పొందిన వ్యక్తిగా నిలిచారన్నారు. రాబోవు రోజులలో కూడా నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో ఉండాలని, వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొలపర్తి బద్రి నారాయణ, ఆశ్విత, 1వవార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, మోడం నవీన్, తుడిమెళ్ళ ప్రవీణ్, చెన్ను ప్రవీణ్, హరి, వాయిలేటి శీను, సాయి, అడ్వకేట్ తుమ్మలపెంట సాయి శరణ్, ముద్దంశెట్టి సురేష్, సురేష్, రామకృష్ణ, విఆర్వో నాగేంద్ర, మను, వెంకటాద్రి, సుమన్, ఉదయ్, రామకృష్ణ, వంశీ, వెంగల్‌రావు, నారదాసరి ప్రవీణ్, కిషోర్ గుప్తా ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

### బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులను అభినందించిన డా॥ క్రాంతి కుమార్

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణ పరిధిలో ఎవరికి అత్యవసర సమయంలో రక్తం అవసరం వచ్చినా బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్లు వల్లకొందు వెంకట రాఘవేంద్ర, పోకల నాగే శ్వర్ రెడ్డి, కనమర్లపూటి కళ్యాణ్‌తో పాటు పలువురు వెంటనే స్పందించి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో వారి వంతు కృషి చేయడం అభినందనీయం అని దివ్య హాస్పిటల్ డా॥ క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం శ్రీ దివ్య హాస్పిటల్ లో ఓ గర్భిణీ మహిళ ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి రాగా వారికి రక్తం తక్కువ ఉండడం వలన హాస్పిటల్ డా॥ సోమేసుల దివ్యశ్రీ, డా॥ క్రాంతి కుమార్ వెంటనే బ్లడ్ డోనర్స్ గ్రూప్ వారికి రక్తం అవసరం అని సమాచారం అందించిన వెంటనే స్పందించిన గ్రూప్ అడ్మిన్ వల్లంకొండు వెంకట రాఘవేంద్ర అక్కడికి చేరుకొని గర్భిణీ మహిళకు రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో మహిళకు రక్తదా నం చేయడం వలన మహిళ సురక్షిత ప్రసవం జరిగింది. అనంతరం డా॥ క్రాంతి కుమార్, డా॥ దివ్యశ్రీ మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా రక్తదానం మరొకరికి ప్రాణదానం లాంటిదన్నారు. బద్వేలు పట్టణంలో ఏ హాస్పిటల్‌లో రక్తం అత్యవ సరమైనపుడు వెంటనే స్పందించి బద్వేలులో ఒక బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు ముందు కొచ్చి రక్తదానానికి కృషి చేయడం సంతోషకరం అని వారిని అభినందించారు.

## సందేశాల సమాహారం మందరం కావ్యం

### ఆధ్యాత్మిక ప్రవాచకులు గంగనపల్లి వెంకటరమణ

**ఒంటిమిట్ట ఏప్రిల్9 ప్రభాతవార్త:**

రామ భక్తుడు, ఆంధ్రవాల్మికీ బిరుదాంకితులు వాసుదాసుగా సుప్రసిద్దలైన వావిలికోలను సుబ్బారావు రచించిన శ్రీమదాంధ్రవాల్మీకీ రామాయణ కావ్యానికి పరిపూర్ణ వ్యాఖ్యానేమే మందర కావ్యామని ఆదా త్మిక ప్రవాచకులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలలో బాగంగా జరుగుతున్న దార్మిక కార్యక్రమాలలో చివరిరోజైన ఆదివారం ఆయన ప్రసంగించారు. మానవ జీవనానికి ఉపమెగపడే పలు సందేశాల సమాహారం మందరం కావ్యమని అన్నారు. మసనులో భక్తి కలిగిన భక్తుని చెంతకే భగవంతుడు వచ్చి చేరతాడని దీనికి నిదర్శనంగా గుహుడు, శబరి పాత్రలను సోదాహరణంగా వివరించారు. రామనామాన్ని మూడుమార్లు ఉచ్చరిస్తే విష్ణు సహస్ర నామంలోని వేయి నామలకు ఎలా సమానమవుతాయె ఆయన వివరించారు. మానవులు దర్మాచరణ ద్వారా ఇహపరాలను సాదించవచ్చునడానికి శ్రీరాముడే నిదర్శనమని ప్రబోదించారు. కార్యక్రమంలో ఆలయ ఆర్చకులు వీణారాఘవాచార్యులు, ఆదికారులు డిల్లీరెడ్డి,గోపిబాబు, ముమ్మడినారాయణరెడ్డి పాల్గొన్నారు.

## జనసేన అత్తిగారి దినేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**రాజంపేట ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని సిటీ కళ్యాణ మండపంలో ఆదివారం జనసేన అసెంబ్లీ నాయకులు అత్తిగారి దినేష్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలకు రంజాన్ ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు అరహం ఖాన్,జనసేన పార్టీ రాష్ట్ర కార్య దర్శులు నాయుబ్ కమల్,తాతంశెట్టి నాగేంద్ర, పార్లమెంట్ జనసేన నాయకులు ముఖరం చాంద్, కడప అసెంబ్లీ ఇంచార్జి సుందర్ శ్రీనివాస్, జనసేన అధికార ప్రతినిధి కీర్తన, రాజంపేట జనసేన నాయకులు వేంకటేశ్వర రావు,రెడ్డి రాణి, లీగల్ సెల్ కత్తి సుబ్బ రాయుడు, ఆకుల నరసయ్య,గురివిగారి వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన అసెంబ్లీ నాయ కులు అత్తిగారి దినేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పవన్ కళ్యాణ్ అమితంగా ఇష్టపడే ముస్లిం మైనారిటీలకు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. జనసేన నాయకులు ముఖరం చాంద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి భజన చేసిన తన సామాజిక వర్గం పూర్తిగా మోస పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయుబ్ కమల్ మాట్లాడుతూ మైనారిటీలను జగన్‌మోహన్ రెడ్డి నట్టేట ముంచారని ఆరోపించారు. పాలకులను ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి అయితే పాలన అద్భుతంగా ఉంటుందని అన్నారు. తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే నంటూ గుబిలి తీసే వారిలా వారి ఎమ్మెల్యేలు ఇండ్ల చుట్టు సిగ్గు లేకుండా తిరుగు తున్నారని, మా నమ్మకం జగన్మోహన్ రెడ్డి కాదని పవన్ కళ్యాణ్ అని అని అన్నారు. కీర్తన మాట్లాడుతూ ముస్లింలను జగన్‌మోహన్ రెడ్డి మోసం చేసారని, పవన్ మైనారిటీ కౌలు రైతులకు,మైనారిటీ పిల్లలకు సహాయం చేశారని ఆయనకు ముస్లిం మైనా రిటీలు అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ముస్లింలకు నమాజ్ అనంతరం భారీగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అత్తిగారి దినేష్ కు శాలువా, బొకేతో జనసేన యువత సత్కరించారు.

## బిజెపిలో 50 మంది యువకులు చేరిక

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



రాజంపేట మండలంలో 50 మంది యువకులు ఆదివారం బిజెపిలో చేరారు. బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో చేరిన యువకులకు అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జగన్ కార్యక్రమంలో పట్టణ ప్రదాన కార్యదర్శి జికె నాగరాజు, ఎస్‌సి మోర్చ పట్టణ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సూర్యచంద్ర, పట్టణ అధ్యక్షులు పత్తిపాటి నవీన్‌కుమార్, కార్యదర్శి సి.రమణ, ఉపాధ్యక్షులు తోట నగేష్ పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**- పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక రవాణా - పరిమితికి మించి ఎక్కువ లోతులో ఇసుక తవ్వకాలు**

**- ఎక్కడా కనిపించని ప్రభుత్వ నిబంధనలు**



**సిద్దవటం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

పెన్నానది నుంచి ఇసుక అక్రమార్కులకు కాసులు కురిపిస్తుంది. రాజకీయ అండ లేక అధికారుల అండ తెలియదు కానీ ఎక్కడా కనిపించని ప్రభుత్వ నిబంధనలు సిద్దవటం మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పెన్నానది నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సమయపాలన లేకుండా టిప్పర్లు, భారీ వాహనాల ద్వారా అధిక లోడుతో తరలిపోతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారని పల్లె గ్రామాల ప్రజలు తీవ్ర విమర్శలను గుప్పిస్తున్నారు. మార్చి నెలలో జనసేన పార్టీ యువ నాయకుడు అధికారి దినేష్‌కుమార్ స్థానికులతో కలిసి ఆందోళన చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు స్థానిక నాయకులు గ్రామస్థులతో కలిసి పెన్నానదిని పరిశీలించి బిల్లులు చూపించాలని టిప్పర్ల లారీల డ్రైవర్లను కోరగా లేవని సమాధానం చెప్పారు. క్వారీకి అనుమతి లేదని అనుమానాలున్నాయని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి క్వారీ గడువు ముగిసినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుండడం దారుణమని అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్‌లు కొనసాగుతుందని అలాగే నిత్యం ప్రమాదాలకు గురి కావడం జరుగుతుండడంతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. జంగాలపల్లి ఇసుక క్వారీ నుంచి తీసుకోవాల్సిన లోతు కన్నా పరిమితికి మించి ఎక్కువ లోతులో నుంచి ఇసుక తీసి హిటాచి యంత్రాల ద్వారా టిప్పర్లు, భారీ వాహనాలకు 18 టన్నులు నిబంధన ఉన్న అంతకు మించి సుమారు 40 టన్నుల వరకు ఇసుకను లోడింగ్ చేసి క్వారీల నుంచి ఇసుక రవాణా కొనసాగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఏమీ తెలియనట్లు తమకు సంబంధం లేనట్లు చూసీ చూడనట్లు వెళ్తుండడంతో భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమయపాలన కూడా లేకుండా రాత్రీ పగలు అనే తేడానే లేకుండా ఇసుక రీచ్ పరిమితులను ఎప్పుడో దాటిపోయినా రాజకీయ ఒత్తిడితోనో లేక ముడుపుల మాయతోనో తెలియదు కానీ అటుపై చూసే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఈ అక్రమ ఇసుక రవాణా ఆగేటట్లు లేదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ ఉరుకుందమ్మను వివరణ కోరగా అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ల విషయం మా దృష్టికి రాలేదని పరిమితి ప్రకారమే ఇసుకను తీసుకెళ్లాలని తెలిపారు. జంగాలపల్లె ఇసుక రిచ్‌కు అనుమతులు ఉన్నాయా లేవా అనేది తెలియదని మైన్స్ అధికారులను అడిగి తెలుసుకుంటామని వివరణ ఇవ్వడం జరిగింది.

## ఐటీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నరసింహ ఆకస్మిక మృతి

**- సంతాపం తెలిపిన సాయినాథ్ వర్మ**


మృతుడు నరసింహ

**కమలాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

కమలాపురం మండల వాసి, కడప పార్లమెంటు ఐటీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నరసింహా ఆకస్మిక మృతికి తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీకి పార్లమెంటు పరిధిలో నరసింహ విశేష సేవలు చేశారని ఆయన పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రాథమిక సమాచారం ప్రకారం వి.ఎన్.పల్లె మండలం బుసిరెడ్డిపల్లెలో స్నేహితుల విందులో పాల్గొని అక్కడే ఆ ప్రాంతంలోనే ఉన్న చిన్నపాటి నీటి కొలనులోకి దిగి ఊపిరి అందక అకస్మాత్తుగా ప్రాణాలు విడిచినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మృతునికి సతీమణి, రాజేశ్వరి, ఎల్‌కేజీ చదివే ఒక కుమార్తె ఉన్నారు. అతి చిన్న వయసులోనే నరసింహ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సాయినాథ్ శర్మ తన ప్రగాఢ సానుభూతుడు శాంతి చేకూర్చాలన్నారు. కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

## ప్రతి ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**- పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు**



**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

పీఆర్‌టీయూ ఏపీ రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశం సోమవారం ఉదయం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరం కడప నందు జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు తమటం కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. సభాధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులు పాఠశాలల్లో అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్ని సమస్యలకు ప్రభుత్వం ద్వారా చక్కని పరిష్కారం చూపగలరనే నమ్మకంతో ప్రస్తుతం జరిగిన రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలను ప్రభుత్వానికి అనుకూలంగా ఉపాధ్యాయుల ఓటు వేసి గెలిపించారని ఉపాధ్యాయులు ఎమ్మెల్సీలపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చవలసిన బాధ్యత ఎమ్మెల్సీలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైష్ణవ కరుణానిధి మూర్తి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బైరి అప్పారావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ ఛైర్మన్ డి.గోపినాథ్, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తరాంధ్ర మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన రామచంద్రారెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కడప,అన్నమయ్య జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లూరి వెంకటరమణ మానుగుంట రవిశంకర్, జగ్గాది వెంకట సుబ్బయ్య, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణరాజు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా శ్రీరామ నవమి రథోత్సవాలు



**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలంలోని బాలిరెడ్డిపల్లె, వై.కోట, అగ్రహారం, పెద్ద ఓరంపాడు, చిన్న ఓరంపాడు తదితర గ్రామాల్లో వాడ వాడలా శ్రీరామ నవమి రథోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది శ్రీరామ నవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామంలోను 9 రోజుల పాటు నవమి ఉత్సవాలలో భాగంగా శ్రీరామలక్ష్మణసీతా హనుమంతుని విగ్రహాలను రథాలలో ఊరేగిస్తూ బాణాసంచా పేలుస్తూ వసంతాలు చల్లుకొని రామభక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డిపల్లె పెద్దలు, గ్రామస్థులు అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## జగనన్నే మా నమ్మకం పోస్టర్లను అతికిస్తున్న పంజం



**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం నందు జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని వైసిపి సీనియర్ నేత, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పోస్టర్‌లు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్నపై మా నమ్మకం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని ఈ కార్యక్రమాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టడం గొప్ప విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరాజపురం సర ్పంచ్ ఆర్.నాగలక్ష్మి, దళిత నాయకులు ఆర్‌వి రమణ, కోఠి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి**


ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ (కృష్మా) అధ్యక్షులు మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి. కార్యదర్శి కాకా సుబ్రమణ్యం యాదవ్. కోశాధికారి గొడిసిపాటి అంకయ్య.

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :**

బద్వేలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ (కృష్మా) నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ శ్రీ మహేశ్వర్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కడప జిల్లా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ సంఘం (కృష్మా) అధ్యక్షులు లెక్కల జోగిరామి రెడ్డి, జిల్లా కృష్మా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బద్వేలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ (కృష్మా) సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి (మహేశ్వర్ రెడ్డి హైస్కూల్), కార్యదర్శిగా కాకా సుబ్రమణ్యం (సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్), కోశాధికారిగా గొడిసిపాటి అంకయ్య (రాయలసీమ హై స్కూల్)తో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి, కార్యదర్శి కాకా సుబ్రమణ్యం యాదవ్, కోశాధికారి గొడిసిపాటి అంకయ్యలు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం సంతోషకరం అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు పలు పాఠశాలల కరస్పాండెంట్లు సముద్రాల శ్రీనివాసులు, దుంపల ఓబుల్‌రెడ్డితో పాటు పలువురు శాలువా, పూల మాలలతో వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న పలువురు.

## దేశానికి వెన్నెముక రైతన్న

**రైతులకు చిరుధాన్యాలపై అవగాహన**



**రాయచోటి, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**

దేశానికి వెన్నెముక రైతన్న అని రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ అరమటి శివ గంగిరెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భాజాపా ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం పలు సేవా కార్యక్రమాలు చేశారు. రాయచోటి రూరల్ పరిధిలోని అబ్బవరం పంచాయతీ నక్కవాండ్లపల్లిలో శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతలకు చిరుధాన్యాలు వినియోగం, సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. గతంలో అన్నదాతలు రాగి, సజ్జ, జొన్న లాంటి చిరుధాన్యాలు విరివిగా పండించేవారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చిరుధాన్యాలు పండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివ గంగిరెడ్డి అన్నారు. దీనికోసం భారతీయ జనతా పార్టీ కూడా రైతాంగానికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్రామరాజు, భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, చిన్నమండెం అధ్యక్షులు జయశంకర్, అన్నమయ్య జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నాగభూషణం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు**



**రాయచోటి, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని టిటిడి పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం మాసాపేటలో షామి మున్వర్ మసీద్ వాటర్ ట్యాంక్ వీధిలో మాజీ టిడిపి పాలక మండలి సభ్యులు రాయచోటి తెలుగుదేవం పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్‌బాబు స్వయంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పవిత్రమైన దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తారని, ఇస్లాం శాంతి, ప్రేమ, దయాగుణాలను ప్రభోదిస్తుందన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజలు ఐక్యమత్యంతో ఉంటూ మత సామరస్యాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, సోదరిమణులు, హిందూ సోదరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా తరహా వైరస్ గురించి అప్రమత్తంగా ఉండాలి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**నందలూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

నందలూరు హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ రౌఫ్‌బాషా ఆధ్వర్యంలో పాఠశాలలో ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞానవేదిక జెవివి వారు ముద్రించిన జాగ్రత్తలు తీసుకొందాం... ఆరోగ్యంగా ఉందాం అనే కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రౌఫ్‌బాషా మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో కరోనా తరహాలో హెచ్3ఎన్2 ఇంఫ్లుయెంజా అనే వైరస్ వ్యాప్తి చెందుతుందని తెలిపారు. నిన్న ఒక్కరోజులోనే దేశమంతా 6 వేల మందికి ఈ వైరస్ సోకిందని, కరోనా తరహాలో ఇటువంటి వైరస్ లక్షణాలు కనిపించిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకొంటే వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, సరోజినిదేవి, కొండమూర్తి పుణ్యవతి, చక్రపాణి, వరప్రసాద్, రాఘసుధ, రామకృష్ణ, సురేష్‌బాబు, శివయ్య, నాన్‌టీచింగ్ సిబ్బంది అంజన, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లె పంచాయతిలో వైకాపా ఇంటింటి ప్రచారం


మందపల్లెలో జగన్ సంక్షేమ పథకాలపై కరపత్రాన్ని అందజేస్తున్న ఆకేపాటి అనిల్, గంగిరెడ్డిలు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మండలంలోని మందపల్లె గ్రామ పంచాయతిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నేత ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జగన్ హయాంలో ప్రజలకు అందజేస్తున్న పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. గత పాలకులకు, జగన్ ఏమి చేశారో తేడా చూడాలని కోరారు. ప్రజల కోసం పని చేస్తున్న జగన్ సర్కార్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మందరం గంగిరెడ్డి, వైకాపా నాయకులు శ్రీహరి, సచివాలయ కన్వీనర్ అర్జున్‌రాజు, నరసయ్య, హరిబాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టిన జగన్ సర్కార్


రాజంపేటలో చంద్రా రాజేశ్వరరావు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహారావ్

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని నాశనం చేశాయని, రాష్ట్ర పరువును జగన్ సర్కార్ తాకట్టు పెట్టి స్వప్రయోజనాల కోసం బరితెగించి వ్యవహరిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంల కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేశాయన్నారు. అధికారంలోకి వస్తే విభజన హామీలను కేంద్రం మెడలు వంచి సాధిస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మోడి దెబ్బకు చేతులు ఎత్తేశారని ధ్వజమెత్తారు. ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపి దుర్మార్గంగా రాష్ట్రాన్ని దోచుకొంటున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై 15 రోజుల పాటు ఈనెల 30 వరకు సిపిఐ ప్రచారాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్‌నాయక్, ఏరియా సహాయ కార్యదర్శి ఎం.ఎస్‌రాయుడు, పి.రెడ్డయ్య, సర్తాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా శివరామకృష్ణదేవర**

రాజంపేట నియోజకవర్గ సిపిఐ నూతన కార్యదర్శిగా ఎం.శివరామకృష్ణదేవరను నియమించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో కార్యదర్శిగా నిచేసిన పి.మహేష్‌కు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పారు. ఆయన స్థానంలో శివరామకృష్ణదేవరను ఎన్నుకొన్నట్లు సిపిఐ వర్గాలు తెలిపాయి.

## ముస్లింల సేవలో వైసిపి నేత కొల్లం గంగిరెడ్డి

**కొల్లం గంగిరెడ్డిచే 2 వేల మందికి ఇఫ్తార్ విందు**


ఇఫ్తార్ విందును పరిశీలిస్తున్న వైసిపి సీనియర్ నేత కొల్లం గంగిరెడ్డి

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని స్థానిక శ్రీనివాస కళ్యాణమండపం నందు ఆదివారం పుల్లంపేట వైసిపి సీనియర్ నేత కీ.శే. కొల్లం బ్రహ్మానందరెడ్డి తమ్ముడు కొల్లం గంగిరెడ్డిచే నియోజకవర్గ 2 వేల మంది ముస్లింలకు ఇఫ్తార్‌విందును ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తన అన్న కీ.శే. కొల్లం బ్రహ్మానందరెడ్డి గతంలో ముస్లింలకు ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేసేవారని అదేకోవలో బ్రహ్మానందరెడ్డి తమ్ముడు కొల్లం గంగిరెడ్డి ముస్లింలకు ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో కొల్లం గంగిరెడ్డి వాల్‌పోస్టర్‌లు యువతను ఎంతో ఆకట్టుకొన్నాయి. ఒక్కసారిగా కొల్లం గంగిరెడ్డి వాల్‌పోస్టర్‌లు చూడడంతో ఒక్కసారిగా రాజకీయ వేడి తలెత్తడంతో పట్టణంలో పలు చర్చా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎంతోకాలంగా కొల్లం గంగిరెడ్డి ఎప్పుడు జనాల్లోకి ఒక్కసారిగా రావడంతో వైసిపి నేతల్లో, ప్రతిపక్ష నేతల్లో రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి.

## ప్రతి మనిషికి వ్యాయామం ఎంతో అవసరం

**జెసి సాయికాంత్ వర్మ**



**కడప, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ప్రతి మనిషి తమ ఆరోగ్యరీత్యా కొంతమేరకైనా వ్యాయామం చేయాల్సిన అవసరముందన్నారు జిల్లా సంయుక్త సర్వోన్నతాధికారి సి.యం.సాయి కాంత వర్మ. కడప ఆఫీసర్స్ క్లబ్ లో ఆధునీకరించిన ప్రధాన భవనాన్ని ప్రారంభిస్తూ 70 సంవత్సరాలుగా కడప ఆఫీసర్స్ క్లబ్ వివిధ రకాలైన క్రీడల వ్యాయామ పరికరాల ద్వారా సభ్యుల సౌకర్యార్థం జిమ్, షటిల్, ఈత, టెన్నిస్, క్యారమ్స్ లాంటి క్రీడలకు ప్రోత్సాహం అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులందరూ కూడా క్లబ్ లో అందుబాటులోవున్న క్రీడలన్నింటిని వినియోగించుకొని శారీకరంగా, మానసికంగా బలంగా వుండాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులందరూ కూడా క్లబ్ లో సభ్యత్వాన్ని తప్పక తీసుకొని క్లబ్ లోని సౌకర్యాలను వారు మరియు వారి కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవలసినదిగా సూచించారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులకు టెన్నిస్, షటిల్, ఈత శిక్షణా కార్యక్రమాలు త్వరలోనే నైపుణ్యం గల శిక్షకుల ద్వారా శిక్షణకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని, తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, తమ పిల్లలకు శిక్షణ యిప్పించవలసినదిగా సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో శిక్షణలో వున్న అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, క్లబ్ కార్యదర్శి డా. పి. యదు భూషణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.బ్రహ్మయ్య, కోశాధికారి జి.కె.వీరభద్రయ్య, కార్యవర్గ సభ్యులు మధుసూధనరెడ్డి, జానుమద్ది విజయభాస్కర్, సుధర్శన బాబురెడ్డి, డా.వెంకటసుబ్బయ్య, సుబ్బరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు సి.యం.సాయి కాంత వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, చంద్రకాంత వర్మ గార్లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం సభ్యులందరికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ శివా రెడ్డి కూడా పాల్గొన్నారు

## సాయిపేటలో చోరీ : కేసు నమోదు

**కడప క్రైం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

కడప టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో సాయిపేటలో నివాసం ఉంటున్న షేక్ చాంద్‌బాషా ఇంటిలో చోరీ జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జయరాములు కేసు నమోదు చేశారు. ఆయన వివరాల మేరకు షేక్ చాంద్‌బాషా తన కుటుంబ సభ్యులతో ఈనెల 7వ తేదీన రాత్రి కమలాపురంలో ఉరుసు ఉత్సవానికి చూసేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి తెల్లవారుజామున 4 గంటలకు వచ్చాడు. ఆ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి కిటికీ పైకి ఎక్కి ఆపైన ఉన్న రేకులను వంచి లోపలికి వెళ్లి బీరువాను పగలగొట్టి అందులోని రెండు తులాల నెక్లెస్, ఇతర ఆభరణాలను ఆపహరించుకొని వెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విస్తృతంగా జగనన్నే మా భవిష్యత్తు


ఆరవ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు నిర్వహిస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు

**వేంపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని 6వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆదివారం విస్తృతంగా నిర్వహించారు. ఆ ప్రాంత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు కలిసి ప్రతి గడప వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మేనిఫెస్టోలో పొందు పరిచిన ప్రతి హామీని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని, గత టీటీడీ ప్రభుత్వం మేనిఫెస్టోను విస్మరించడం జరిగిందని ప్రజలకు వివరించారు. తమకు ప్రస్తుత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మంచి జరిగిందని చెబుతూ ఈసారి కూడా జగనన్నే రావాలంటూ అన్నివర్గాల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, వార్డు సభ్యుడు బికారి, సచివాలయ కన్వీనర్లు నసీమ్‌బాషా, ఆదినారాయణ, గృహసారథులు, నాగేంద్ర, సుబ్బరాయుడు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ పొద్దుతిరుగుడు సాగుతో అధిక దిగుబడులు


పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న మ్యాజిక్ సీడ్స్ కంపెనీ ఎండి

**వీరబల్లి, ఏప్రిల్ 09ప్రభాతవార్త:**

మా ్యజిక్ ఎంహెచ్‌ఎస్ 915 పొద్దుతిరుగుడు విత్తనాల సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మ్యాజిక్ కంపెనీ ఎండి మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. ఆదివారం విశ ్వప్రసాద్ ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో మండలంలోని డి.రాచప ల్లిత పంచాయతీ బలిజపల్లెలో, కోటర్స్ రాచపల్లిలో సాగుచేసిన పొద్దుతిరుగుడు పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర కంపెనీల కన్నా మ్యాజిక్ ఎంహెచ్‌ఎస్-915 విత్తనాలు అధికంగా సాగు చేశార న్నారు. పంట దిగుబడి ఇతర కంపెనీల కన్నా ఎక్కువగా వచ్చిందని ప్రజలు ఆశ భావం వ్యక్తం చేశారు. సాగుచేసిన రైతులను కూడా పాటించిన విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విత్తనం సాగు చేయడం వల్ల మాకు దిగుబడులు బాగా వచ్చాయని ఆయా గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన రైతులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేవారు. ఈ కార్యక్రమంలో విశ ్వనాథరెడ్డి, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటరమణ నాయుడు, నాగార్జు న రాజు, వెంకటేష్, ప్రసాద్ రాజు, తాకేశ ్వర్ రెడ్డి, ఆయా

## నమ్మకం నువ్వే మా జగనన్న కార్యక్రమం



**పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 9ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళ పట్టణంలో నాల్గొవ సచివాలయ పరిధిలో చితానంద నగర్‌లో ఎంపిటిసి గుర్రప్ప, సచివాలయ కన్వీనర్ చిన్న గుర్రప్పల ఆధ్వర్యంలో నమ్మకం నువ్వే మా జగనన్న కార్యక్రమంను ఆదివారం గృహ సారథులు వాలంటరీలతో ఇంటింటికి తిరిగి ఈ నాలుగు సంవత్సరాలలో జగనన్న చేసిన పరిపాలన గురించి, ప్రజలకు అందుతున్న పథకాలను వివరిస్తూ మరోక సంవత్సర కాలంలో జరగబోయే ఎన్నికల యందు మీ ఆశీర్వాదం మెండుగా జగనన్నకు ఉంఆలని కోరారు. ప్రతి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి ఆ ఇంటి సభ్యుడు చేత 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు.